# గుంటూరు జిల్లా అసాధారణ రాజపత్రము

**GUNTUR DISTRICT**

**EXTRADINARY GAZETTE PUBLICATION BY AUTHORITY**

వరుస నెం ః                                                                 తేది      07/ 2021

# చిలకలూరి పేట పురపాలకసంఘం

## ఫైనల్ నోటిఫికేషను

## 1965 వ సం పు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము లోని సెక్షను॥83 ప్రకారము

ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం, 1965 మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిన జి.ఓ.యమ్.ఎస్ .నెం:198 యం ఎ & యు డి (జె 1) డిపార్టుమెంటు, తేది:24.11.2020 లోని " ఆస్తిపన్ను విధింపు నియమాలు –2020" ల ననుసరించి ఆస్తుల క్రయవిక్రయాలకు రిజిస్ట్రేషన్ &స్టాంప్స్ డిపార్టుమెంటు వారు నిర్ణయించు భవనములు మరియు వాటి స్థలముల 'మూలధన విలువ 'ఆధారముగా ఆస్తిపన్ను విధించుటకు ప్రభుత్వం వారు నిర్దేశించియున్నారు.ఈ విధానం తేది:01-04-2021 నుండి అమలు చేయవలసి యున్నది.

కావున, ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం, 1965 లోని సెక్షన్ 81, 85 మరియు 87 ప్రకారం ఆస్తి పన్ను విధించుటకు గాను మరియు అట్టి ఆస్తి పన్ను రేటు నివాస భవనముల 'మూలధన విలువ ' మొత్తం పై **0.15%** మరియు నివాసేతర భవనముల 'మూలధన విలువ 'మొత్తం పై **0.30%** విధించులాగున కౌన్సిల్ వారు తమ తీర్మానం నెం.1087, తేది: 24-12-2020 నందు ప్రతిపాదించియున్నారు.

( తిప్పిచూడుము)



Scanned with CamScanner

వివరములు ఈ క్రింది షెడ్యూలు నందు చూపడమైనది.

## షెడ్యూలు

| | ఇంటి పన్ను శాతము (సంవత్సరమునకు) | | ఖాళీ స్థలం పై పన్ను శాతం:0.20% (సంవత్సరమునకు) |
|---|---|---|---|
| | నివాస భవనములపై పన్ను శాతము:0.15% | నివాసేతర భవనములపై పన్ను శాతము:0.30% | |
| 1.సాధారణ పన్ను శాతము | 0.075 | 0.15 | 0.10 |
| 2. నీటిపన్ను శాతము | 0.02 | 0.033 | 0.024 |
| 3.డ్రైనేజి పన్ను శాతము | 0.02 | 0.033 | 0.024 |
| 4.లైటింగ్ పన్ను శాతము | 0.015 | 0.024 | 0.012 |
| 5.కన్జర్వేన్సీ పన్ను శాతము | 0.02 | 0.06 | 0.04 |
| **మొత్తం పన్ను శాతము** | **0.15%** | **0.30%** | **0.20%** |

అంతేకాక, ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము, 1965 నందలి సెక్షను, 83 మేరకు సదరు ప్రతిపాదిత పన్ను శాతములపై ఏవేవి అభ్యంతరాలు / సూచనలు / సలహాలు ఉన్న యెడల 30 దినములలో అనగా తేది.09-03-2021 లోపు లిఖితపూర్వకముగా పురపాలక సంఘ కార్యాలయములో దాఖలుపరచవలసినదిగా తెలియజేయుచూ డ్రాఫ్టు (ముసాయిదా) నోటిఫికేషన్ ఈ కార్యాలయపు ఆర్.ఓ.సి.నెం:536582, తేది:09-02-2021 న ఈనాడు తెలుగు దినపత్రిక ద్వారా ప్రకటించడమైనది .

అయితే, సదరు ప్రతిపాదిత పన్ను శాతములపై ఏవిధమైన అభ్యంతరాలు / సూచనలు / సలహాలు నిర్ణీత గడువులోగా దాఖలు కాబడలేదు.

కావున ,ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం , 1965 లోని సెక్షన్ 81, 85 మరియు 87 ప్రకారం ఆస్తి పన్ను విధించుటకుగాను మరియు అట్టి ఆస్తి పన్ను రేటు నివాస భవనముల 'మూలధన విలువ ' మొత్తం పై <u>0.15%</u> మరియు నివాసేతర భవనముల "మూలధన విలువ" మొత్తం పై <u>0.30%</u> విధించు అంశము ను కౌన్సిలు వారు తమ తేది. 30-06-2021 నాటి నెం. 71 గల తీర్మానము నందు అంతిమంగా ఆమోదించడమైనది

D. Ravindra 16/7/2021

కమీషనరు ,

చిలకలూరిపేట పురపాలక సంఘం.

**<u>ఆర్.ఓ.సి.నెం.E-536582/2020/A1</u>**

16/7/21 16/07/2021



Scanned with CamScanner